- యూపీలో బీజేపీ ఎంపీపై భార్య పోటీ
- త్వరలో వాట్సాప్‌లో సుప్రీంకోర్టు సేవలు
- ఐఐటీయన్లకు ప్లేస్‌మెంట్స్‌లో నో జాబ్స్
- హార్లిక్స్ హెల్త్ డ్రింక్ కాదు న్యూట్రిషనల్ డ్రింక్
- ప్రైవేటు ఆస్తిలో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' లో..

శుక్రవారం FRIDAY 26.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+10+4 Pages: 10+10+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 322 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

శుక్రవారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-35, శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 7-46 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: అనురాధ తెల్లవారుజామున 3-41 వరకు. వర్జ్యం: ఉదయం 6-37 నుంచి ఉదయం 8-18 వరకు. రాహుకాలం: ఉదయం 10-39 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-26 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-44 నుంచి సాయంత్రం 6-25 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# రైతుబంధు ఉంటదో.. ఊడుతదో!



'మీ వడ్లకు 500 బోనస్ అందిందా?' కేసీఆర్ ప్రశ్న
'లేదు.. లేదు.. లేదు' ఎలుగెత్తి నినదించిన ప్రజలు.

'మీకు 15 వేల రైతు భరోసా అందిందా?' కేసీఆర్ ప్రశ్న.
'లేదు.. లేదు.. లేదు' చేతులెత్తి జవాబిచ్చిన జనం.

'నేనిచ్చిన 10 వేల రైతుబంధు అయినా ఈ సారి మీకు పడిందా?' కేసీఆర్ ప్రశ్న.
'పడలేదు.. పడలేదు..' ఉద్రేకంతో దద్దరిల్లేలా అరిచిన ప్రజలు.

'మరి ఈ రైతుబంధు ఉంటదో.. ఊడుతదో? మీ కోసం.. ఎవరు కొట్లాడాలె?' కేసీఆర్ ప్రశ్న.
'కేసీఆర్.. కేసీఆర్.. కేసీఆర్..' దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వని.

ప్రజల తరఫున కొట్లాడే పంజు ఎవరు?.. కేసీఆర్ ప్రశ్న
'కేసీఆర్.. కేసీఆర్..' జనం ఉత్సాహం

'అందరం కలిసి యుద్ధం చేద్దాం కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలవాలె.' కేసీఆర్ ఉద్బోధ.

ఐదు ఎకరాలకే ఇస్తమంటే.. ఆరేడు ఎకరాలున్నోడు ఎటు పోవాలె? మీ అబ్బ జాగీరు పోతున్నదా?. మీ ముల్లె ఏమన్న పోతున్నదా? రైతులకు బెంజ్ కార్లు ఉన్నయా? కోట్ల ఆస్తులు ఉన్నయా?

- పంటల బోనస్ బోగస్.. తులం బంగారం తుస్సు
- పొలాలకు కరెంటు కట్.. ధాన్యం కొనుగోల్‌మాల్
- మన బిడ్డలకు స్కూటీలు రాలె.. లూటీలు వచ్చినయ్
- గురుకులాల్లో పిల్లలకు విషాహారం పెడుతున్నరు
- అడ్డగోలుగా విద్యుత్తు బిల్లులు.. ప్రజలు గొల్లుగొల్లు
- కండ్ల ముందు తెలంగాణ ఎండుతుంటే ఊరుకోవాల్నా?
- తెలంగాణ కష్టపడ్డదే కాంగ్రెస్‌తో.. నష్టపడ్డదే బీజేపీతో
- మళ్లా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నరు?
- దేవుడి పేరుతో బీజేపీ ఓట్లు దండుకుంటున్నది
- దేవుడి మీద ఒట్లతో కాంగ్రెస్ కాలం గడుపుతున్నది
- భువనగిరి రోడ్ షోలో దునుమాడిన కేసీఆర్
- సూర్యాపేట నుంచి భువనగిరి దాకా బస్సుయాత్ర

దేవుడు నన్ను తెలంగాణ కోసమే పుట్టించిండు. ఇయ్యాల రైతుల గుండెల్లో, తెలంగాణ ప్రజల హృదయాల్లో కనిపించేది కేసీఆర్. కేసీఆర్ గుండె చీల్చితే కనిపించేది తెలంగాణ. నా ప్రాణం ఉన్నంత వరకు, భగవంతుడు నాకు శక్తి ఇచ్చినంతవరకు తెలంగాణలో ఎవ రికి అన్యాయం జరిగినా నిద్రపోను. భూమి, ఆకాశం ఒక్కటి చేసి, పిడుగులు పడ్డంత పోరాటం చేస్తా

మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తున్నరా? కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం ఇస్తున్నరా? నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తున్నరా? జాబ్ క్యాలెండర్ ప్రక టించారా? మెగా డీఎస్సీ ప్రకటన వచ్చిందా?

మోదీ హయాంలో రూపాయి విలువ పడిపోయింది, మహిళలకు రక్షణ లేదు, దేశంలో పేదరికం పెరిగిపోయింది, ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని పట్టించుకోకుండా అక్షింతలు కలపాలె.. తీర్థం పుచ్చుకోవాలె, పులిహోర ప్రసాదం తినాలె, ఊరేగింపులు తియ్యాలె. అక్షింతలు, పులిహోర, తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతయా? మన పొలాలకు నీళ్లు తెస్తయా?

› వివరాలు లోపలి పేజీల్లో






# ముగ్గురు నేతన్నల బలి

## 24 గంటల్లో ముగ్గురి మృతి.. సిరిసిల్లలో మరణ మృదంగం



సిరిసిల్ల పట్టణంలో ఆత్మహత్య చేసుకున్న ఆడిచర్ల సాయి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్

ఉమ్మడి రాష్ట్రంలో ఉరిసిల్లగా మారిన సిరిసిల్లలో మళ్లీ ఆనాటి దౌర్భాగ్యస్థితి దాపురిస్తున్నది. కేసీఆర్ సర్కారు దిద్దుబాటు చర్యలతో, అండదండలతో పదేండ్లపాటు బతుకు భరోసా పొందిన నేతన్న.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఆగమాగమైపోతున్నడు. ప్రభుత్వం నుంచి వర్క్ ఆర్డర్లు అందక, నేసిన బట్టల్ని కొనేవారులేక మీ బతుకేందని అడిగే వాడు కనిపించక రాష్ట్ర వ్యాప్తంగా నేతన్న చితికిపోతున్నడు. గత 24 గంటల్లోనే సిరిసిల్లలో ఏకంగా ముగ్గురు నేత కార్మికులు ఉరికొయ్యకు వేలాడి ప్రాణాలు తీసుకున్నారు. కాంగ్రెస్ పరిపాలన రాష్ట్రాన్ని మళ్లీ పాతరోజులకు తీసుకుపోతున్నదనే హెచ్చరికను జారీ చేశారు.

› 3











# కాంగ్రెస్‌లో అగ్రకుల రాజ్యం!

- 12 జనరల్ ఎంపీ సీట్లలో 9 ఓసీలకే
- రెడ్డి సామాజిక వర్గానికి 7 స్థానాలు
- మొక్కుబడిగా బీసీలకు మూడు సీట్లు
- బీఆర్‌ఎస్‌లో బీసీలకే అగ్రతాంబూలం
- 12 జనరల్ ఎంపీ స్థానాల్లో 6 బీసీలకు
- రెడ్డి సామాజిక వర్గానికి నాలుగు సీట్లు
- బీఆర్‌ఎస్‌లో సామాజిక సమన్యాయం

రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకుగానూ 3 ఎస్సీలకు, 2 ఎస్టీలకు రిజర్వు చేయగా, మిగతావి (12) జనరల్ స్థానాలు. అధికార కాంగ్రెస్ పార్టీ 12 జన రల్ సీట్లలో 9 స్థానాలను అగ్రకు లాలకు కట్టబెట్టింది. అందులో 7 సీట్లను ఏకంగా రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించింది.

› 4